నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
13 నవంబర్ 2024
పేజీలు 8

**హిమానీ నద సరస్సులు**

హిమానీ నద సరస్సుల విస్తీర్ణం పెరుగుతుంది. పర్యావరణ మార్పు వల్ల 2011తో పోలిస్తే 2024 వరకు వీటి విస్తీర్ణం 10.81% వైశాల్యం పెరిగిందని కేంద్ర జల సంఘం గుర్తించింది.

**మంచు ఏర్పడకుండా పరిశోధన:** నీటిలోని ఆవిరి మూలంగా లేదా నీటిలోని వాయువు మూలంగా ఏర్పడే మంచును నిరోధించేందుకు శాస్త్రవేత్తలు కొత్త పద్ధతిని కనుగొన్నారు. గ్రాఫీన్ ఆక్సైడ్‌తో కూడిన ఒక చిన్న పొరను అభివృద్ధి చేశారు. ఇది సమర్థంగా పనిచేస్తుంది.

# తెలంగాణ రాష్ట్ర ఎగుమతుల్లో యూఎస్ఏ వాటా శాతం?

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

1. 2019-20 నుంచి 2023-24 వరకు సంవత్సరాల వారీగా భారతదేశ వృద్ధిరేట్లను మొదటి నుంచి ఇప్పటివరకు పెరుగుతున్న క్రమంలో అమర్చండి?
ఎ. 3.9 శాతం బి. -5.8 శాతం
సి. 9.7 శాతం డి. 7 శాతం
ఇ. 8.2 శాతం
1) సి, బి, డి, ఎ, ఇ 2) ఎ, డి, బి, సి, ఇ
3) ఎ, సి, డి, బి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ

2. 2023 ఆర్థిక సర్వే ప్రకారం 2021-22లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల తలసరి ఆదాయాన్ని అవరోహణ క్రమంలో అమర్చండి?
ఎ. గోవా బి. సిక్కిం సి. ఢిల్లీ
డి. చండీగఢ్ ఇ. తెలంగాణ ఎఫ్. కర్ణాటక
1) ఎ, బి, సి, డి, ఎఫ్, ఇ
2) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్
3) ఎ, సి, బి, డి, ఇ, ఎఫ్
4) ఎ, డి, బి, సి, ఇ, ఎఫ్

3. భారతీయ రాష్ట్రాలను 2023-24లో అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రం నుంచి అత్యల్ప వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రాలను క్రమంలో అమర్చండి?
ఎ. తెలంగాణ బి. పశ్చిమ బెంగాల్
సి. పంజాబ్ డి. ఉత్తరప్రదేశ్
1) ఎ, సి, బి 2) ఎ, బి, సి
3) బి, ఎ, సి 4) బి, సి, ఎ

4. 1972, 1974, 1981లో దేశంలో ఆమోదం పొందిన పర్యావరణ చట్టాలను, వాటిని ప్రకటించిన క్రమంలో అమర్చండి?
ఎ. వన్యప్రాణుల (రక్షణ) చట్టం
బి. గాలి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం
సి. నీరు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం
1) ఎ, బి, సి 2) ఎ, సి, బి
3) సి, ఎ, బి 4) సి, బి, ఎ

5. పీఎం ముద్ర యోజనలో సరైన అంశాలను గుర్తించండి?
ఎ. ఈ పథకం 2015లో ప్రారంభం
బి. ఈ పథకం చిరువ్యాపారులు, చిన్న సంస్థలకు రుణాలను మంజూరు చేస్తుంది
సి. 2024-25 బడ్జెట్‌లో రుణ గరిష్ఠ పరిమితి రూ.20,00,000 లకు పెంచారు
డి. ఈ పథకంలో శిశు రుణాల ద్వారా రూ.50,000 లోపు, కిశోర్ రుణాల ద్వారా రూ.50,000 నుంచి రూ.5 లక్షల్లోపు, తరణ్ రుణాల ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల్లోపు, తరణ్ ప్లస్ ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల్లోపు రుణాలను మంజూరు చేస్తున్నారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) అన్నీ సరైనవే 4) సి, డి

6. బయోమాగ్నిఫికేషన్‌కు సంబంధించి సరైనది ఏది?
ఎ. ఇది వరుస పోషక స్థాయిల్లో విషపూరితం సాంద్రత పెరుగుదలను సూచిస్తుంది
బి. ఈ దృగ్విషయం పాదరసం, డీడీటీకి ప్రసిద్ధి చెందింది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

7. కార్వే కమిటీ 1955కు సంబంధించి సరైనది ఏది/ఏవి?
ఎ. దీన్ని గ్రామం, చిన్నతరహా పరిశ్రమల కమిటీ అని కూడా అంటారు
బి. గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడానికి చిన్నతరహా పరిశ్రమలను ఉపయోగించుకునే అవకాశాన్ని ఇది గుర్తిస్తుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు



8. కింది ప్రభుత్వ పథకాలను వాటి అమలు ప్రకారం కాలక్రమానుసారం అమర్చండి?
ఎ. జన్‌ధన్ యోజన
బి. అటల్ పెన్షన్ యోజన
సి. ఆయుష్మాన్ భారత్
డి. ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్‌ధన్
1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, సి, డి
3) ఎ, సి, బి, డి 4) ఎ, డి, బి, సి

9. కోనేరు రంగారావు కమిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూమికి సంబంధించిన అంశాలను పరిశీలించింది. కమిటీ ప్రధానంగా దృష్టి సారించని విషయం కింది వాటిలో ఒకటి ....
1) అసైన్ భూముల వివరాలు
2) భూ హక్కుల నిర్ధారణ
3) కౌలు నియంత్రణ, భూ రికార్డులు
4) కార్పొరేట్ వ్యవసాయం

10. హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి కొత్త ఔట్ పేషెంట్ భవనాన్ని నిర్మించి, అధునాతన వైద్య పరికరాలను అందించడానికి ఏ ప్రభుత్వ రంగ సంస్థ ఒప్పందం చేసుకుంది?
1) హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
2) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్
3) హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
4) ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్

11. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
ఎ. దేశంలో కుటుంబ నియంత్రణ పథకం 1952లో ప్రారంభమయ్యింది
బి. ప్రపంచంలో కుటుంబ నియంత్రణ ప్రవేశ పెట్టిన తొలి దేశం చైనా
సి. శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) ప్రకారం 2020లో సగటున జాతీయ సంతానోత్పత్తి రేటు 2గా ఉంది
డి. శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ ప్రకారం 2020లో సగటున తెలంగాణ సంతానోత్పత్తి రేటు 1.5గా ఉంది
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఎ, సి, డి

12. తెలంగాణలో జిల్లాలు, పట్టణ స్థానిక సంస్థల సంఖ్యను జతపర్చండి? (రెవెన్యూ మండలాల సంఖ్య)
ఎ. రంగారెడ్డి 1. 16
బి. నల్లగొండ 2. 8
సి. మేడ్చల్ మల్కాజిగిరి 3. 13
డి. మంచిర్యాల 4. 7
5. 9
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-3, డి-5
3) ఎ-1, బి-2, సి-5, డి-4
4) ఎ-3, బి-2, సి-1, డి-5

13. తెలంగాణ ప్రభుత్వ వాణిజ్యం, ఎగుమతి ప్రోత్సాహక శాఖ ప్రకారం 2021-22లో తెలంగాణ నుంచి వ్యవసాయం, అనుబంధ ఎగుమతులను జతపర్చండి?

| వస్తువులు | ఎగుమతులు (రూ.కోట్లలో) |
|---|---|
| ఎ. పత్తి | 1. 3,053 |
| బి. తృణధాన్యాలు | 2. 1480 |
| సి. కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు | 3. 1936 |
| డి. మాంసం | 4. 268 |

1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-3, సి-4, డి-2

14. తెలంగాణ సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్ 2024 ప్రకారం రాష్ట్రంలో 24.33 లక్షల మెట్రిక్ టన్నులు 2022-23లో ఏవి ఉత్పత్తి అయ్యాయి?
1) పండ్లు 2) కూరగాయలు
3) సుగంధ 4) పువ్వులు

15. తెలంగాణ ప్రభుత్వ వాణిజ్యం, ఎగుమతి ప్రమోషన్ విభాగం 2024 ప్రకారం 2022-23లో తెలంగాణ నుంచి ఎగుమతి చేసిన వస్తువులకు సంబంధించి కింది వాటిని జతపర్చండి?

| దేశం | రాష్ట్ర ఎగుమతుల్లో వాటా |
|---|---|
| ఎ. యూఎస్ఏ | 1. 28.16 శాతం |
| బి. యూఏఈ | 2. 6.90 శాతం |
| సి. చైనా | 3. 5.20 శాతం |

1) ఎ-2, బి-1, సి-3
2) ఎ-1, బి-2, సి-3
3) ఎ-2, బి-3, సి-1
4) ఎ-1, బి-3, సి-2

16. కింది వాటిని జతపర్చండి?
ఎ. హెచ్‌పీఐ-1 1. 1997
బి. హెచ్‌పీఐ-2 2. 1998
సి. ఎంపీఐ 3. 2010
డి. హెచ్‌డీఐ 4. 1990
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-2, డి-4

17. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
ఎ. ప్రస్తుత ఖాతా స్వేచ్ఛా బదలాయింపుపై సీ రంగరాజన్ కమిటీ అధ్యయనం చేసింది
బి. మూలధన ఖాతా స్వేచ్ఛా బదలాయింపుపై ఎస్ఎస్ తారాపోర్ కమిటీ అధ్యయనం చేసింది
సి. విదేశీ ఎగుమతులను ప్రోత్సహించాలని అబిద్ హుస్సేన్ కమిటీ సిఫారసు చేసింది
1) అన్నీ సరైనవే 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

18. కార్ల్‌మార్క్స్ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ దశకు సంబంధించి సరికానిది?
ఎ. ఈ దశను అత్యధికంగా వృద్ధి చెందిన దశగా పేర్కొన్నాడు
బి. ఈ దశలో ఆర్థిక వ్యవస్థ రెండుగా చీలిపోతుంది
సి. భూములన్నీ భూస్వాముల చేతిలో ఉంటాయి
డి. ఈ దశలో ఉత్పత్తి సాధనాలు పెట్టుబడిదారుల చేతిలో ఉంటాయి
1) సి 2) బి 3) ఎ 4) డి

19. విదేశీ వర్తక విధానం- 2023లో సరైన అంశాలను గుర్తించండి?
ఎ. ఈ విధానం 5 సంవత్సరాల కాలపరిమితిలో ప్రవేశ పెట్టారు
బి. 2030 నాటికి భారతదేశ వస్తుసేవల ఎగుమతుల మొత్తాన్ని 2 ట్రిలియన్ డాలర్లుగా సాధించాలి
సి. ప్రపంచ వర్తకంలో ఎగుమతుల్లో భారత్ వాటాను పెంచడానికి 4 పిల్లర్లను రూపొందించారు
డి. రూపాయిని ప్రపంచ వాణిజ్యంలో ఉపయోగించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలి
1) అన్నీ సరైనవే 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

20. వర్తక నిబంధన (టర్మ్స్ ఆఫ్ ట్రేడ్-టీవోటీ)లో సరైన అంశాలను గుర్తించండి?
ఎ. ఎగుమతి ధరల సూచీ, దిగుమతి ధరల సూచీలకు మధ్య గల సంబంధాన్ని వివరిస్తుంది
బి. టీవోటీ విలువ కంటే ఎక్కువగా ఉంటే అనుకూల విదేశీ వర్తకం అంటారు
సి. టీవోటీ విలువ 1 కంటే తక్కువగా ఉంటే ప్రతికూల విదేశీ వర్తకం అంటారు
డి. ఇండియా టీవోటీ విలువ కంటే తక్కువ (దిగుమతులపై ఆధారపడింది)
1) అన్నీ సరైనవే 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, డి

21. కార్పొరేషన్ పన్ను అనేది?
1) రాష్ట్రం చేత విధించబడి, రాష్ట్రానికే చెందుతుంది
2) కేంద్రం చేత విధించబడి, రాష్ట్రాల వసూలు చేసి, రాష్ట్రాలే వినియోగిస్తాయి
3) కేంద్రం చేత విధించబడి, రాష్ట్రాలు వసూలు చేసి, కేంద్రానికే చెందుతుంది
4) కేంద్రం చేత విధించబడి, కేంద్రం వసూలు చేసి కేంద్రానికే చెందుతుంది

22. కేంద్ర ప్రభుత్వం ఏ పన్ను విధించి, వసూలు చేసి, వాటిని సంపూర్తిగా రాష్ట్రాలకు కేటాయిస్తుంది?
1) ఆదాయ పన్ను 2) స్టాంప్ డ్యూటీ
3) సంపద పన్ను 4) సర్వీస్ ట్యాక్స్

23. కింది అంశాలను అధ్యయనం చేసిన వారిని జతపర్చండి?
ఎ. ఎంబీ షా 1. నల్లధనం
బి. ఎన్‌కే సింగ్ 2. ఎఫ్ఆర్‌బీఎంఏ
సి. బిమల్ జలాన్ 3. బడ్జెట్‌లో ప్లాన్, నాన్ ప్లాన్ వర్గీకరణ రద్దు
డి. రాజా చెల్లయ్య 4. పన్నుల సంస్కరణలపై
5. బ్యాంకులు
1) ఎ-1, బి-2, సి-3, డి-5
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-1, బి-3, సి-2, డి-4

24. కింది వాటిని జతపర్చండి?

| పథకం | ప్రవేశపెట్టిన ప్రణాళిక |
|---|---|
| ఎ. కనీస అవసరాల పథకం | 1. 12వ |
| బి. నాబార్డ్ | 2. 6వ |
| సి. అన్నపూర్ణ యోజన | 3. 9వ |
| డి. స్వచ్ఛ భారత్ అభియాన్ | 4. 5వ |
| | 5. 7వ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-5, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-2, సి-3, డి-5
4) ఎ-4, బి-2, సి-3, డి-1

25. తెలంగాణ ఆర్థిక సర్వే- 2024 ప్రకారం 2023-24లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల శాతాన్ని పెరుగుతున్న క్రమంలో అమర్చండి?
ఎ. నాగర్‌కర్నూలు బి. మెదక్
సి. జనగామ డి. నల్లగొండ
1) డి, సి, బి, ఎ 2) ఎ, బి, సి, డి
3) డి, సి, ఎ, బి 4) ఎ, బి, డి, సి

26. తెలంగాణకు సంబంధించి కింది వాటిని కాలక్రమానుసారంగా అమర్చండి?
ఎ. టీ హబ్ బి. టీజీ ఐ పాస్
సి. టీజీ బీ పాస్
1) ఎ, సి, బి 2) బి, ఎ, సి
3) ఎ, బి, సి 4) సి, బి, ఎ

27. మిర్దాల్ ప్రకారం వెనుకబడిన దేశాల్లో తక్కువ అభివృద్ధి చోటు చేసుకోవడానికి కారణం?
1) అధిక విస్తరణ ప్రభావాలు, తక్కువ బ్యాక్‌వాష్ ప్రభావాలు
2) తక్కువ విస్తరణ ప్రభావాలు, అధిక బ్యాక్‌వాష్ ప్రభావాలు
3) విస్తరణ ప్రభావాలు, బ్యాక్‌వాష్ ప్రభావాలు రెండూ తక్కువ
4) విస్తరణ ప్రభావాలు, బ్యాక్‌వాష్ ప్రభావాలు రెండూ ఎక్కువ

28. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో మతాల వారీగా అత్యధిక లింగ నిష్పత్తి ఉన్న మతాల సరైన క్రమాన్ని గుర్తించండి?
1) క్రైస్తవం, బౌద్ధులు, జైనులు, ముస్లింలు, హిందువులు, సిక్కులు
2) క్రైస్తవం, జైనులు, బౌద్ధులు, ముస్లింలు, హిందువులు, సిక్కులు
3) జైనులు, బౌద్ధులు, క్రైస్తవం, ముస్లింలు, హిందువులు, సిక్కులు
4) జైనులు, హిందువులు, క్రైస్తవం, ముస్లింలు, బౌద్ధులు, సిక్కులు

**సమాధానాలు**

1-4, 2-2, 3-3, 4-2, 5-3, 6-3, 7-3, 8-1, 9-4, 10-2, 11-4, 12-1, 13-3, 14-1, 15-2, 16-1, 17-1, 18-3, 19-3, 20-1, 21-4, 22-2, 23-2, 24-4, 25-1, 26-2, 27-2, 28-1.

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్